ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం, 20 మే, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




# నల్లమల అభివృద్ధికి ప్రత్యేక కృషి

## నల్లమల డిక్లరేషన్ ఆవిష్కరణ

గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు

రైతులందరికీ ఉచితంగా ది సోలార్ పంపుసెట్లు

ఇందిర సౌర గిరిజల వికాసం' పథకం ప్రారంభం

నల్లమలను ఆదర్శంగా నిలుపుతానన్న సిఎం రేవంత్

**అమ్రాబాద్:** నల్లమల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోడు భూములను వ్యవసాయానికి అనుకూలంగా మారుస్తున్నామని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో 'ఇందిర సౌర గిరిజల వికాసం' పథకాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా 'నల్లమల డిక్లరేషన్'ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు చేపడతామని తెలిపారు. అనంతరం నల్లమల ప్రాంతం గురించి సీఎం ప్రసంగించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారని నాటి రోజులను సీఎం గుర్తు చేశారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే తన గుండె ఉప్పొంగిపోతోందన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రైతులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తామని శుభవార్త చెప్పారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తామని అన్నారు. దిగ్గజ కంపెనీలతో పోటీపడేలా శిల్పారామం దగ్గర మహిళలకు స్టాళ్లు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. సన్నబియ్యం లబ్ధిదారుల ఇంటికి స్వయంగా

మిగతా 2లో

# డిక్లరేషన్లు కాదు.. డెడికేషన్ కావాలి



గతంలో ప్రకటించిన డిక్లరేషన్లు ఏమయ్యాయి

## కాంగ్రెస్ నల్లమల డిక్లరేషన్‌పై హరీష్ విమర్శలు

**హైదరాబాద్:** ఆర్భాటంగా డిక్లరేషన్లు ప్రకటించడమే తప్ప.. అమలు చేసే డెడికేషన్ మాత్రం అస్సలు లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. అమలు చేస్తామన్న రైతు డిక్లరేషన్ ఆగమైపోయింది.. బీరాలు పలికిన బీసీ డిక్లరేషన్ దిక్కు లేకుండా పోయిందని.. ఇప్పుడు కొత్తగా నల్లమల డిక్లరేషన్ తెరమీదకు తీసుకొచ్చారని మండిపడ్డారు. పైన పటారం లోన లొటారం డిక్లరేషన్ల పేరిట డంబాచారమని సెటైర్ వేశారు. తాను నల్లమల బిడ్డనని గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి.. తనను కలుసుకోవడానికి వచ్చిన అమాయక చెంచు బిడ్డలను అరెస్టు చేసి తన నిరంకుశ నైజాన్ని మరోసారి బయటపెట్టు-కున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కడిక్కడ ముందస్తు అరెస్టులు చేసి, చెంచు ఉద్యమ నాయకులను నిర్బందించి నల్లమల డిక్లరేషన్ ప్రకటించడమే ప్రజా పాలనా అని ప్రశ్నించారు. ఎప్పటిలాగే రేవంత్ ప్రసంగంలో తెచ్చి పెట్టు-కున్న ఆవేశం తప్ప, కం-టె-ంట్ లేదు, కాం-టె-స్ట్ లేదని అన్నారు. ఆత్మస్తుతి పరనింద తప్ప, అక్కరకు వచ్చే ముచ్చట లేదని విమర్శించారు. అలవా-టైన ఊకదంపుడు ప్రసంగాన్నే అదే పనిగా దంచాడని అన్నారు. తమ పరిపాలన ప్రయోజానలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారని డబ్బా కొట్టు-కున్నడని చెప్పారు. అవును రేవంత్ రెడ్డి గారూ.. మీ అసమర్థ పాలనలో అమలు కాని హామీలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారు అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రుణమాఫీ ఎగ్గొట్టినందుకు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ బావురుమంటు-న్నందుకు.. కల్లాల దగ్గర పడిగాపులు కాస్తూ కన్నీరు పెట్టు-కుంటు-న్నందుకు.. వడగండ్లతో పంట నష్టపోయి గుండెలు బాదుకుంటు-న్నందుకు రైతులు.. మిమ్మల్నే గుర్తు చేసుకుంటున్నారని మండిపడ్డారు. మహాలక్ష్మి కింద నెల నెలా రావాల్సిన 2500 ఇంకా రావడం లేదని ఆడబిడ్డలు.. కల్యాణ లక్ష్మి కింద రావాల్సిన తులం బంగారం కోసం ఆడపిల్ల తల్లిదండ్రులు.. మీరిస్తామన్న స్కూటీ-ల కోసం ఆశగా ఎదురు చూస్తున్న యువతులు.. పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారని అన్నారు. విద్యాభరోసా కింద ఇస్తామన్న 5 లక్షల కార్డు కోసం విద్యార్థులు.. ఏడాదిలో ఇస్తామని చెప్పి ఏడాదిన్నర దాటు-తున్నారని 2లక్షల ఉద్యోగాల కోసం, ఏ నెలకు ఆ నెలకు ఖాళీలను భర్తీ చేస్తూ ప్రకటిస్తామన్న జాబ్ క్యాలెండర్ కోసం నిరుద్యోగులు గుర్తు చేసుకుంటు-న్నారని చెప్పారు. ఇంకా పింఛన్లు పెంచుతలేవని అవ్వాతాతలు, దివ్యాంగులు, నిస్సహాయులు.. డీఏ, పీఆర్సీ, పింఛన్ ప్రయోజనాల

మిగతా 2లో



# పెరుగుతున్న దేశ ద్రోహుల జాబితా

తాజాగా హర్యానా నుహ్‌లో మరొకరి అరెస్ట్

అరెస్టయిన వారంతా ఐఎస్ఐకు సహకరిస్తున్న వారే

2లో

# ఎల్లో అలర్ట్



తెలంగాణలో భారీ వర్షాలు.. హెచ్చరించిన ఐఎండీ

## బంగాళాఖాతంలో అల్పపీడనం..

**హైదరాబాద్:** తెలంగాణలో మరో ఐదురోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. రాబోయే మూడురోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశాలున్నాయని తెలిపింది. సోమవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. మంగళవారం కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. మిగతా జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వానలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. బుధవారం కరీంనగర్ పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వానలు పడే చాన్స్ ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట

మిగతా 2లో

# నల్లమల డిక్లరేషన్ చారిత్రాత్మకం

గిరిజనుల జీవితల్లో వెలుగులు నింపేది

వెయ్యికోట్లతో రాజీవ్ యువవికాస్ ప్రారంభం

డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క



**అమ్రాబాద్:** భూమి కోసం ఈ గడ్డపై పోరాటాలు జరిగాయని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది అని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభ బహిరంగ సభలో డిప్యూటీ- సీఎం

మిగతా 2లో



యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో

# విస్తుపోయే నిజాలు

దాడికిముందు పహల్గామ్‌ను సందర్శించినట్లు గుర్తింపు

2లో

వీడియోలు తీసి పాక్‌కు పంపినట్లు నిర్ధారణ



# వరంగల్ రైల్వే స్టేషన్ కొత్త లుక్ చూశారా?

కాకతీయుల చరిత్రాత్మక కళ ఉట్టిపడేలా వరంగల్ రైల్వే స్టేషన్ సుందరంగా రూపుదిద్దుకుంది. మే 22న పునః ప్రారంభానికి సిద్ధమవుతోన్న ఈ రైల్వే స్టేషన్ ఫొటోలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ 'ఎక్స్'లో షేర్ చేసుకున్నారు. 'అమృత్ స్టేషన్ వరంగల్.. 2024 ఫిబ్రవరిలో పనులకు శంకుస్థాపన జరగ్గా.. మే 2025 నాటికి పనులు పూర్తి కావొచ్చాయి" అని పేర్కొంటూ గతంలో ఈ రైల్వే స్టేషన్ ఎలా ఉండేది? ఇప్పుడెలా ఉందో పోల్చేలా పలు చిత్రాలను షేర్ చేశారు. వరంగల్ రైల్వే స్టేషన్‌ను మే 22న ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా

మిగతా 2లో

# అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ.. అగ్ని ప్రమాదంపై లేదా?

ప్రాణాలు పోయాక పరిహారం ప్రకటించడం కాదు..

ప్రాణనష్టం జరగకుండా చూడండి.. సీఎం రేవంత్‌కి కేటీఆర్ హితవు

అందాల పోటీల మీద పెట్టిన శ్రద్ధ.. మౌలిక వసతుల కల్పనపై పెడితే బాగుంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. అంబులెన్స్‌లో ఆక్సిజన్ సిలిండర్లు, మాస్కులు, ఫైరింజన్‌లో నీళ్లు ఉంటే గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంలో ప్రాణనష్టం తప్పేదని అన్నారు. ఫైర్ బ్రిగేడ్‌కు సరైన మాస్కులు లేకపోవడంతో వాళ్లు లోపలికి వెళ్లి బాధితులను

మిగతా 2లో



# హయత్ నగర్ డిపో రోడ్‌లో





# అదమరిస్తే అంతే..!

## మూల మలుపుతో పొంచి ఉన్న ప్రమాదం.! కంకర పరిచారు రోడ్డు మరిచారు..
## కనిపించని సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్స్, రేడియం స్టిక్కర్స్






**కృష్ణవేణి హాస్పిటల్ నుంచి డిపో రోడ్డుకు వెళ్లే మూలమలుపు ప్రమాదకరంగా ఉంది, రోడ్డు లేక వాహనాలకు ఇబ్బంది అవుతుందని అనే విషయాన్ని మేము కాలనీ కమిటీ సభ్యులం ఆర్ అండ్ బి అధికారులకు స్థానిక కార్పొరేటర్ కూడా పలుమార్లు చెప్పడం జరిగింది. అదే రోడ్డులో ట్రాన్స్ఫారం సమస్యను కూడా అధికారులకు తెలిపామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డిపో రోడ్ లో బీటీ రోడ్ ఏర్పాటు చేయాలని, సూచిక బోర్డులను ఏర్పాటు చేసి, డిపో రోడ్డుకు వచ్చే మూలమలుపు వద్ద చిరు వ్యాపారుల బండ్లను తొలగించాలని, నిత్యం వాహనాల రద్దీగా ఉండే ప్రాంతం కనుక స్పీడ్ బ్రేకర్స్ వేయాలని తెలిపారు**

**-శ్రీనివాస కాలనీ ప్రెసిడెంట్ పైళ్ళ సుదర్శన్ రెడ్డి**

**హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి**

హయత్ నగర్ డిపో రోడ్డు కృష్ణవేణి హాస్పిటల్ నుంచి డిపో రోడ్డుకు వెళ్లాలంటే మూల మలుపు అతి ప్రమాదకరంగా తయారైంది అక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి, ఆ రోడ్డు మార్గాన వెళ్లాలంటే భయపడుతున్న వాహనదారులు, ఆ రోడ్డులో 1 డిపో 2 డిపో ఆర్టీసీ బస్సులు అధికంగా తిరుగుతాయి, కోర్టుకు వచ్చే వాహనాలు, అక్కడున్న పాఠశాలల స్కూల్ బస్సులు, శ్రీ చైతన్య కాలేజీ కి వచ్చే పేరెంట్స్, మరియు పద్మావతి కాలనీకి శాంతినగర్ వెళ్లే ప్రజలు, వెళ్లే దారి నిత్యం ప్రజలతో రద్దీగా ఉంటుంది ఎక్కువగా తిరిగే వాహనాలు తరచుగా రాకపోకలు సాగించడంతో రోడ్డు కూడా గుంతల మయంగా మారింది, ఈ రోడ్డులో సూచిక బోర్డులు లేవు, స్పీడ్ బ్రేకర్స్ లేవు, రేడియం స్టిక్కర్లు లేకపోవడం ఇలా ప్రమాదకరంగా ఉండడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు దాన్ని తీవ్రత అధికంగా ఉంటుందని అంటున్నారు

**కంకర పరిచారు.. రోడ్డును మరిచారు..**

కృష్ణవేణి హాస్పిటల్ వద్ద డిపో రోడ్డు మూలమలుపు అతి ప్రమాదంగా ఉందని తెలిసిన రోడ్డుపైన కంకర పరిచారు రోడ్డు మాత్రం మర్చిపోయారు.. ఆ రోడ్ నుంచి బస్సు వచ్చిన కారు కూడా వెళ్లలేని పరిస్థితి, కేవలం 30 ఫీట్ల రోడ్డు మాత్రమే అదే మూలమలుపులో హార్డ్వేర్ షాప్ సిమెంటు, ఐరన్ కోసం భారీ వాహనాలు రావడం, అక్కడే చిరు వ్యాపారుల తోపుడు బండ్లు వ్యాపారాలు చేయడం ప్రజలకు ఎంతో ఇబ్బందిగా మారింది, హైవే చేరుకోవాలంటే టూ వీలర్స్ వాహనాలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. కంకర జారడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి కాలనీవాసులు రోడ్డు వెడల్పు ఏర్పాటు చేసి, కొత్త రోడ్లు వేసి స్వీట్ బ్రేకర్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారు.

**- వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్**



## కిరాణం అండ్ జనరల్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కాంశెట్టి వెంకటేశం గుప్తా ప్రమాణ స్వీకారం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 19 : నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవం కిరాణా అండ్ జనరల్ అసోసియేషన్ భవనములో నూతన అధ్యక్షులుగా కాంశెట్టి వెంకటేశం గుప్తా ఉపాధ్యక్షులుగా కైరం కొండ వెంకట నరసయ్య ఊర కృష్ణమూర్తి గుప్తా ప్రధాన కార్యదర్శిగా లింగాల లింగస్వామి గౌడ్, కోశాధికారిగా తడక మల్ల శ్రీనివాస్ గుప్తా,ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా గుత్తా సురేందర్ రెడ్డి,బి వీరోజి,సహాయ కార్యదర్శులుగా చల్లా మహేందర్ రెడ్డి, సముద్రాల శ్రీనివాస్ గుప్తా,సంయుక్త కార్యదర్శిగా గోరంటి నరసింహారాజు,కార్యవర్గ సభ్యులుగా ఉప్పల కృష్ణ గుప్తా ఎర్ర వెంకటేష్ గౌడ్, గట్టు సాయికిరణ్ గుప్తా, గుడుగుంట్ల వెంకటేష్,మంచి కంటి శంకర్ గుప్తా గౌరవ అధ్యక్షులుగా ఢిల్లీ శంకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. గౌరవ సలహాదారులుగా వీసం చంద్రారెడ్డి, కాంసెట్టి చంద్రశేఖర్ గుప్తా, గోశిక సత్యనారాయణ,గట్టు ప్రభాకర్ గుప్తా లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పాల్గొని అనంతరం మాట్లాడుతూ కిరాణం జనరల్ బిజినెస్ చౌటుప్పల్ చాలా డెవలప్మెంట్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ కిరాణా మరియు నిత్యవసర వస్తువులు ప్రజలకు సరసమైన ధరలకు అందిస్తూ సమాజానికి సేవ చేయడంలో కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పురపాలిక వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, పెద్దింటి బుచ్చిరెడ్డి గుజ్జుల సురేందర్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్ బోయ దేవేందర్, కడారి కల్పన, సుర్వి నరసింహ, ఉడుగు మల్లేష్,మంచి కంటి భాస్కర్ గుప్తా,తదితరులు పాల్గొన్నారు... ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీరాములు నూతన పాలకమండలిచే ప్రమాణ స్వీకారం చేయించారు..



## కొనుగోలు కేంద్రాలలో వేగవంతం చేయాలి.. జిల్లా కలెక్టర్ వి హనుమంతరావు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 19 : ప్రాథమిక సహకార సంఘం చౌటుప్పల్ పీపీసీ సెంటర్లు నేలపట్ల, ఏ ఎం సి చౌటుప్పల్ సెంటర్లను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వి.హనుమంతరావు సందర్శించారు. ఈ యొక్క కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు వేగవంతం చేయాలని తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి చింతల దామోదర్ రెడ్డి కొనుగోలు కేంద్రాలలో ఉన్న పలు సమస్యలు జిల్లా కలెక్టర్ కి తెలియజేయడం జరిగింది.ముఖ్యంగా రవాణా సమస్య ఎక్కువగా ఉన్నదని రైస్ మిల్లుల దగ్గర దిగుమతి రెండు నుంచి మూడు రోజులు పడుచున్నదని తెలిపారు.దానికి జిల్లా కలెక్టర్ డిఎస్ ఓ కి ఫోన్ ద్వారా రైస్ మిల్లర్ల దగ్గర దిగుమతి గురించి అడిగారు.దానికి డి ఎస్ ఓ మిల్లర్ పూసల గోదాం తీసుకున్నారు.50 మంది అమాలీలు కూడా ఉన్నారు.రేపటి నుండి దిగుమతి త్వరగా జరుగుతుదని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి,ఎమ్మార్వో హరికృష్ణ,ఏఈఓ శంకరయ్య, గిర్కంటి నిరంజన్ గౌడ్, ఢిల్లీ మాధవరెడ్డి, చిన్నం బాలరాజు,సంఘ సెక్రటరీ వై.రమేష్ రైతులు పాల్గొన్నారు.

## ఎస్‌సీఆర్‌కి 465 కోట్ల ఆదాయం

హైదరాబాద్ , మే 9 : దక్షిణ మధ్య రైల్వే(ఎస్‌సీఆర్) అంచనాలకుమించి రాణిస్తున్నది. గత నెలలో ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా రూ.465.38 కోట్ల ఆదాయం సమకూరినట్టు రైల్వే అధికారులు తెలిపారు. ఒక నెలలో ఇంతటి స్థాయిలో ఆదాయం రావడం ఇదే తొలిసారని రైల్వే ఉన్నతాధికారులు తెలిపారు. ఏప్రిల్ 2023లో 2.19 కోట్ల మంది ప్రయాణికులు రైల్వేను వినియోగించుకున్నారు. క్రితం ఏడాది ఇదే నెలలో 1.72 కోట్ల మంది ప్రయాణికులతో పోలిస్తే 27.10 శాతం అధికమని పేర్కొంది. రోజు నడిచే రైళ్లతోపాటు 65 ప్రత్యేక రైళ్లు ప్రవేశపెట్టడం కూడా ఆదాయం పెరగడానికి దోహదం చేసినట్టు తెలిపారు. అలాగే 11.298 మెట్రిక్ టన్నుల సరుకు రవాణా చేసింది. తద్వారా రూ.1,106 కోట్ల ఆదాయం ఆర్జించింది.






## భారత్‌లో బెస్ట్ సెల్లింగ్ కారు మారుతి వ్యాగన్-ఆర్..!

కరోనాకు ముందుతో పోలిస్తే.. తర్వాతి కాలంలో ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ పర్సనల్ మొబిలిటీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. సాధ్యమైనంత మేరకు స్పేసియస్‌గా, ఎక్కువ మంది ప్రయాణించడానికి వీలుగా ఉండే ఎస్‌యూవీ కార్ల కొనుగోళ్లకు మొగ్గుతున్నారు. గతేడాది 2022లో అమెరికన్లు ఫోర్డ్ ఎఫ్ సిరీస్ ఎస్ యూవీ కార్లపై మోజు పెంచుకున్నా.. తర్వాత ఇండియాలో బెస్ట్ సెల్లింగ్ కారుగా మన మారుతి వ్యాగన్-ఆర్ నిలిచింది. భారత్ మొదలు అగ్రరాజ్యం అమెరికా, బ్రిటన్, చైనా, జర్మనీ దేశాల్లో అత్యధికంగా అమ్ముడైన కార్ల వివరాలు తెలుసుకుందామా.. !

**ఫోర్డ్ 'సీ' సిరీస్ కార్లపైనే అమెరికన్ల మోజు**

అగ్రరాజ్యం అమెరికాలో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన కార్ల తయారీ సంస్థ ఫోర్డ్.. ఎఫ్ సిరీస్ కార్లపై అమెరికన్లు మనస్సు పారేసుకున్నారు. 2022లో అత్యధికంగా ఫోర్డ్ 'ఎఫ్' సిరీస్ కార్లు సొంతం చేసుకున్నారు. 2021తో పోలిస్తే గతేడాది (2022)లో 9,08,921 కార్లు అమ్ముడయ్యాయి. 2021లో 8,94,757 కార్లు సేల్ అయ్యాయి. 2022లో ఎస్‌యూవీ కార్లు 8,61,256 అమ్ముడు పోయాయి.

# సారూ.... మా ఊరు పేరు మార్చండి

## ప్రభుత్వ రికార్డుల నుంచి దొంగల ధర్మారం పేరును తొలగించండి
## పేరు చెప్పుకోవాలంటేనే బాధగా ఉంది
## ధర్మారం పేరుగా మార్చాలంటూ గ్రామస్తుల విన్నపాలు




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 19 : కొన్ని ఊర్ల పేర్లు వింటేనే వినసొంపుగా ఉంటాయి. ఊరు పేరు చెప్పగానే అక్కడి ప్రజల జీవన విధానం, కట్టుబాట్లు, ఆచారాలు ఇట్టే తెలిసిపోతాయి. అయితే ఈ గ్రామం పేరు చెప్పగానే చెప్పుకోలేని బాధగా ఉంటోంది. ఆ గ్రామమే సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం దొంగల ధర్మారం. గ్రామానికి సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వులన్నీ దొంగల ధర్మారం పేరిటనే జారీ అవుతున్నాయి. ఏదైన శుభకార్యాలకు వెళ్లినప్పుడు మీది ఏ ఊరు అని అడిగితే ఊరు చెప్పుకునేందుకు అవమానకరంగా ఉంటోందని స్థానికులు వాపోతున్నారు. పాలకులు గ్రామం పేరు మార్చేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోతున్నారు.

**ఊరికి ఆ పేరు ఎలా వచ్చిందంటే**

అదొక మారుమూల గ్రామం. ఒకప్పుడు కరువుకు నిలయంగా ఉండేది. రవాణా సౌకర్యం ఉండేది కాదు. సైకిళ్లు, ఎండ్లబండ్లు వెళ్లేందుకు కనీసం రహదారులు లేని దుస్థితి. పేదరికంలో జీవనం గడిపేవారు. సౌడు భూముల్లో వ్యవసాయం చేయలేక రైతులు ఆకలితో అలమటించే వారు. తినటానికి తిండి లేక కుటుంబాలు చిన్నాభిన్నం అయిన పరిస్థితి. కరువు కాటకాలు ఇక్కడి ప్రజలను మానసికంగా కుంగదీశాయి. వేరే మార్గం లేక తిండి కోసం ఇక్కడి ప్రజలు పరిసర గ్రామాల్లో చిన్న చిన్న దొంగతనాలు చేయడం మొదలు పెట్టారు. ఇలా ఆ ఊరుకి దొంగల ధర్మారం పేరు వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. ఆ రోజుల్లో ఎక్కడ దొంగతనాలు జరిగినా దొంగల ధర్మారం గ్రామం వారే చేసినట్లుగా నానుడి ప్రచారంలో ఉంది.

**పేరు మార్చి గౌరవం కల్పించండి**

మా ఊరు పేరును గౌరవంగా చెప్పుకునేలా ధర్మారంగా మార్చాలి. మేము ఎక్కడికి వెళ్లినా గ్రామం పేరు చెప్పాలంటే ఇబ్బంది పడుతున్నాం. రెవెన్యూ రికార్డుల్లో ఇప్పటికీ దొంగల ధర్మారం గానే ఉంది. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని గ్రామం పేరును మార్చాలి.

**ప్రభుత్వానికి వినతులు**

గతంలో గ్రామ సర్పంచ్ మాశెట్టి కనకమ్మ, ఎంపీటీసీ మాలోతు నాను నాయక్‌లు ప్రభుత్వ రికార్డుల నుంచి దొంగల ధర్మారం పేరును తొలగించాలని తీర్మానం చేశారు. రికార్డుల్లో ధర్మారం పేరు ఉండేలా చర్యలు తీసుకోవాలని అప్పటి పెద్దపెల్లి ఎంపీ సుగుణ కుమారి, అప్పటి ఎమ్మెల్యే బొమ్మ వెంకటేశ్వర్లు,

# వృద్ధులకు పాదాచారీలకు ఆసరాగా నిలిచిన- కాంగ్రెస్ నేత మహమ్మద్ అక్బర్ అలీ

**షాది ఖానా వద్ద పార్క్ బెంచీల ఏర్పాటు హర్షణీయమంటున్న గ్రామ ప్రజలు**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం 14వ వార్డు షాది ఖానా వద్ద పాదాచారులు, వృద్ధులు సేద తీరడానికి పార్క్ బెంచ్ లను ఏర్పాటు చేసిన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అక్బర్ అలీ. ఈ సందర్భంగా మాట్లాడుతూ నారాయణపురం ఎటు కిలోమీటర్ పైనే ఉంటుందని, వృద్ధులకు వృద్ధాప్య పింఛన్లు కావాలన్నా, పోస్ట్ ఆఫీస్ కి వెళ్లాలన్న, గ్రామ పంచాయతీకి వెళ్లాలన్న, ఎస్ బి ఐ, గ్రామీణ వికాస బ్యాంకులకు వెళ్లాలన్న, చౌరస్తా బస్సు సౌకర్యం కోసం వెళ్లాలన్నా షాదీ ఖానా దారిలో వృద్ధులు పాదాచారీ లు వెళుతుంటారని, ఇక్కడ ఉన్న చెట్ల ద్వారా అలసి ఇక్కడ చెట్ల కింద నిలబడడం ఎన్నో సందర్భాలు చూశానని, వారికి ఏదైనా సహాయం చేయాలన్న ఆలోచనతో నేడు వృద్ధులకు, పాదాచారీల కోసం షాది ఖానా వద్ద పార్కు బెంచీలు ఏర్పాటు చేశానని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్,జిల్లా కార్యదర్శి నోముల మాధవరెడ్డి, రాచకొండ రమేష్ బాబు,అంతటి స్వామి గౌడ్,రిపోర్టర్ సింగం కృష్ణ,వలిగొండ మాధవులు,విష్ణు,ఉస్మాన్ఆరిఫ్,బిక్షం,పాల్గొన్నారు. మహమ్మద్ అక్బర్ అలీ వృద్ధులకు, పాదాచారీలకు పార్క్ బెంచీలు ఏర్పాటు చేయడంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

# పట్టణంలో నిర్వహించే అభివృద్ధి పనులను వేగంగా చేయించండి

**జిల్లా కలెక్టర్ ను కోరిన పిసిసి ప్రధాన కార్యదర్శిపోత్నక్**



వార్త మిర్రర్ ప్రతినిధి మే 19:భువనగిరి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నేతృత్వంలో పట్టణంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగింది అట్టి పనులను పూర్తి చేయడంలో సంబంధిత కాంట్రాక్టర్లు సంబంధిత అధికారులు నిర్లక్ష్య వైఖరిని వల్ల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి విమర్శలకు గురై ప్రజలు అవస్థలకు గురవుతున్నారు ఇట్టి అంశంపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ శ్రీ హనుమంతరావు కలిసి ప్రజలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే విధంగా పట్టణ అభివృద్ధి పనుల విషయంలో డబల్ బెడ్ రూమ్ లు ప్రభుత్వ సొమ్మంతా దుర్వినియోగంకి గురవుతున్నాయి నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లోని అన్నిటిని ఆకతాయిలో పూర్తిగా విధ్వంసం చేస్తున్నారు అధికారులకు పట్టి పరింపు లేకుండా ఉన్నది,అదేవిధంగా భువనగిరి పట్టణంలో చరిత్రమైన రహదారి బంగ్లా దానికి గౌరవ తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి నూతనంగా మంత్రి పదవి బాధ్యతలు చేపట్టగానే భువనగిరి రహదారి బంగ్లా మరమతుల కొరకు 10 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగింది దానిని అట్టి కాంట్రాక్టర్ పనులను పూర్తి చేయకుండా సగంలోని ఆపివేసి రహదారి బంగ్లాకు తాళంవేయడంతో అధికారుల నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనం అని అన్నారు అలాగే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను వెంటనే పూర్తి చేసి రోడ్లపై చిరు వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారస్తులకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ లోకి తీసుకొని వచ్చి వాళ్లకు ఉపాధి కల్పిస్తూ రహదారిపై ట్రాఫిక్ అంతరాయం తొలగిపోయే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. బొమ్మయిపల్లి శిధిల వ్యవస్థలో ఉన్న ఎస్సీ కమిటీ హాల్ భవనాన్ని హౌసింగ్ బోర్డ్ కాలనీలోని హై టెన్షన్ వైర్లను ఇందిరానగర్ లోని ఇరుకైన గల్లీలలో సిసి రోడ్లు మురికి కాలువలు నిర్మాణం చేసి ప్రజలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పై నమ్మకం వచ్చే విధంగా పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను సంబంధిత కాంట్రాక్టర్లతో సంబంధిత అధికారులతో వెంటనే పూర్తి చేయించాలని కలెక్టర్ కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ ఈరపాక నరసింహ పిట్టల బాలరాజ్ దాసరి మధు బట్టు మహేందర్ సిరిపంగ శివలింగం ఇటుకల దేవేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది

# మూడవ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష

**- ఐదేళ్లు సర్పంచ్ గా ఉండి ఏనాడైనా పట్టించుకున్నారా..?**

**- ఇది ప్రజల కోసం చేస్తున్న నిరాహార దీక్ష**

**- బిజెపి నాయకులు బొల్గం నరేందర్ గౌడ్**



కల్వకుర్తి మే 19 వార్త మిర్రర్ ప్రతినిధి:- మాదారం, రాచాలపల్లి మధ్య మట్టి రోడ్డును బీడీ రోడ్డు నిర్మాణం పై నేటికీ స్పందించని ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు దీక్షల పేరిట స్వార్థ రాజకీయాలు చేస్తున్నారని ఓ నాయకుడు వాట్సాప్ లో రాసి పెట్టినవారికి మేము ఒకట్టే చెబుతున్నా మా స్వార్థం ఎక్కడో ఉందో నిరూపించాలని బోల్గం నరేందర్ గౌడ్ అన్నారు.దీక్ష పేరిట నాటకాలు చేయటానికి మా స్వలాభం కోసం రాజకీయాలు చేయట్లేదు ప్రజల అవసరాల కోసమే దీక్ష శిబిరం ఏర్పాటు చేస్తున్నాంఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలని 2024 వ సంవత్సరంలో జూలై నెలలో సిఎం పేషీలో వినతి పత్రాన్ని అందజేశాముమాధారం గ్రామానికి ఐదేళ్లు సర్పంచ్ గా ఉన్న కాలంలో ఏనాడైనా పట్టించుకున్నారా మాధారం గ్రామ ప్రజల తరుపున ఏ చిన్న సమస్య ఉన్న వారికి అందుబాటులో ఉంటూ పై అధికారులతో అనుక్షణం అనుబంధంగా ఉంటూ సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాడుతూ వచ్చాను.అలాటిది మాపై తప్పుడు ఆరోపణలు మోపడం సరైన పద్ధతి కాదని బోల్గం నరేందర్ గౌడ్ హెచ్చరించారు. రెండవ టెండర్ లో రోడ్డు దక్కించుకున్నారని తెలియజేస్తున్నా నాయకులకు నేను ఒకటే సవాలు మీ దగ్గర ఆ రోడ్డు పనులకు సంబంధించిన ఆ టెండర్ వారి అగ్రిమెంట్ కాపీ ఏం అయిన ఉంటే బహిరంగంగా ప్రజలకు చూపించండి అంతే కానీ మాపై నిందలు మోపడం మీకు సరైనది కాదని అన్నారు.ఈ రోజు మేము చెప్పట్టిన ఈ దీక్షకు పలు గ్రామాల ప్రజలు రైతులు మహిళలు నాయకులు యువకులు సైతం దీక్ష శిబిరం వద్దకు వచ్చి సంఘీభావం తెలపడం తట్టుకోలేకపోతున్నారని,మండలంలోని పెద్ద నాయకులు అని చెప్పుకునే మీరు మీ ఎమేల్యే తో మాట్లాడి త్వరగా పనులు తక్షణమే ప్రారంభం అయ్యేలా చూడండని తెలియజేశారు.

## టిడిపి సంస్థాగత ఎన్నికల నిర్వహణలో భాగంగా గుజ్జా మల్లారెడ్డి గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు ఎన్నిక.

**నియామక పత్రాలను అందించిన.అడ్ హక్ కమిటీ సభ్యులు**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల నిర్వహణలో భాగంగా గుజ్జా మరియు మల్లారెడ్డిగూడెం గ్రామాలలో నారాయణపురం మండల అడ్ హక్ కమిటీ సభ్యులు శ్రీపతి రామ్ రెడ్డి, కుందారపు యాదయ్య ,అవ్వారి సుబ్బారావు, కొలను వేణుగోపాల్ రెడ్డి, మైల గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. గుజ్జ గ్రామ శాఖ అధ్యక్షుడిగా నర్రి నరసింహ, ఉపాధ్యక్షుడు ఎన్న సత్తిరెడ్డి ,ప్రధాన కార్యదర్శి ఎర్ర మహేష్ ,కార్యనిర్వాహక కార్యదర్శులు ఎర్ర లింగస్వామి ,ఎర్ర మల్లయ్య ,దోటి సుధాకర్ కార్యదర్శులు పోలోజు అంజయ్య ,బొల్లం నరసింహ, గోపరాజు శేఖర్ కోశాధికారి కుకుడాల గోవర్ధన్ రెడ్డి లను ఎన్నుకోవడం జరిగింది. మల్లారెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడిగా కడ్తాల స్వామి ఉపాధ్యక్షుడు బొంగు రాజు ప్రధాన కార్యదర్శి తోటకూరి పాండు కార్యనిర్వాహక కార్యదర్శులు కొంపల్లి జంగయ్య, కొంపల్లి అశోక్, తోటకూరి శంకరయ్య కార్యదర్శులు తండా జంగయ్య, కడ్తాల గాలయ్య ,కొంపల్లి శ్రీను కోశాధికారి భారతరాజు అంజయ్య గార్లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు రాపోలు నరసింహ మరియు సీనియర్ నాయకులు బడుగు లక్ష్మయ్య విచ్చేసి నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీలను అభినందిస్తూ గ్రామాలలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసి పార్టీకి పూర్వ వైభవం తేవాలని సూచించారు.



## ప్రభుత్వ భూములను కాపాడకుంటే ఆందోళనలు ఉధృతం

మందమర్రి, మే 19: వార్త మిర్రర్ ప్రతినిధి

దురాక్రమణ గురైన ప్రభుత్వ భూములను కాపాడకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేందర్ స్పష్టం చేశారు. సోమవారం నస్పూర్ లో గల జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రభుత్వ భూములు కాపాడాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, మండలంలోని అందుగులపేట గ్రామపంచాయతీ పరిధిలోని మందమర్రి శివారు సర్వేనెంబర్ 364 లో గల ఎకరం 30 గుంటల భూమిని ఊర చెరువు అభివృద్ధి కోసం, రైతుల వద్ద నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిన, భూమి కబ్జాకు గురవుతుందని అధికారులకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూములను కాపాడాలని డిమాండ్ చేశారు.




## మే 21న సింగరేణి పాఠశాల సర్ణోత్సవాల లోగో ఆవిష్కరణ

మందమర్రి, మే 19: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించా స్వర్ణోత్సవ వేడుకల లోగో ను బుధవారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో సింగరేణి అధికారులు ఆవిష్కరించనున్నారని పాఠశాల కరస్పాండెంట్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె పురుషోత్తం లు సోమవారం ప్రకటనలో తెలిపారు. బుధవారం నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జి శ్రీనివాస్ రావు, స్థానిక ఏరియా జిఎం జి దేవేందర్ లు హాజరై, లోగోను విడుదల చేయడంతో పాటు స్వర్ణోత్సవాలకు సంబంధించిన కార్యక్రమం వివరాలు, తేదీని సైతం వెల్లడించడం జరుగుతుందని తెలిపారు. స్వర్ణోత్సవ వేడుకలకు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, ప్రస్తుత, పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలన్నారు.



## నూతన హెరిటేజ్ మిల్క్ డైరీ పార్లర్ ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

సంస్థాన్ నారాయణపూర్ మే 19:( వార్త మిర్రర్)

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో నూతన హెరిటేజ్ మిల్క్ డైరీ పార్లర్ ఓనర్ జనగాం గ్రామానికి చెందిన బొంగు నవీన్ గౌడ్ ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నూతన హెరిటేజ్ మిల్క్ డైరీ పార్లర్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎపూరి సతీష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,నోముల మాధవరెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ ,బొంగు రమేష్,ప్రభుత్వ ఉపాధ్యాయులు బోద్రబోయిన నర్సింహ, మంచాల దశరథ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సంవత్సరం 2025 ఎఫ్ వై 25 ను ప్రోత్సాహకరంగా ముగించిన ఐస్ మేక్..

**నాల్గవ త్రైమాసికం 4 లో 64% పెరుగుదల, ఎఫ్.వై 25లో ఆదాయం రూ. 480 కోట్లు**



హైదరాబాద్ వార్త మిర్రర్ : దాదాపు 50 కంటే ఎక్కువ వాణిజ్య మరియు పారిశ్రామిక శీతలీకరణ పరికరాల తయారీలో అగ్రగామిగా ఉన్న ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్, ఎన్ ఎస్ ఈ, ఐ మేక్, మార్చి 31, 2025తో ముగిసిన నాల్గవ త్రైమాసికం మరియు పూర్తి సంవత్సరానికి బలమైన ఆర్థిక ఫలితాలను నివేదించింది.మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికానికి (%ు%4 ఎఫ్ వై 25), కంపెనీ తమ కార్యకలాపాల నుండి రూ. 180.82 కోట్ల ఏకీకృత ఆదాయాన్ని నివేదించింది, ఇది %ు%4 ఎఫ్ వై 24లో రూ. 140.14 కోట్ల నుండి సంవత్సరానికి 26.76% బలమైన పెరుగుదలను సూచిస్తుంది. ఇది గత త్రైమాసికం తో పోలిస్తే ఈ త్రైమాసికం లో 29.02% వృద్ధి నమోదు చేసింది. ఈ త్రైమాసికంలో ఈ బి ఐ టి డి ఎ రూ. 21.85 కోట్లుగా ఉంది, గత సంవత్సరం ఇదే కాలంలో అది రూ. 20.93 కోట్లు.అయితే, అధిక ఇన్‌పుట్ ఖర్చుల కారణంగా ఈ బి ఐ టి డి ఎ మార్జిన్ 14.93% నుండి 12.08%కి తగ్గింది. ఈ త్రైమాసికంలో పన్ను తర్వాత లాభం (పి.ఎ.టి) రూ. 11.66 కోట్లు గా నిలిచింది. మార్చి 31, 2025 ( ఎఫ్. వై 25)తో ముగిసిన పూర్తి ఆర్థిక సంవత్సరానికి, ఐస్ మేక్ రూ. 480.42 కోట్ల కార్యకలాపాల నుండి ఏకీకృత ఆదాయాన్ని సాధించింది, ఇయర్ ఆన్ ఇయర్ 26.76% పెరుగుదల నమోదు చేసింది. డైరెక్టర్ల బోర్డు ఈక్విటీ షేరుకు రూ. 2.25 తుది డివిడెండ్‌ను సిఫార్సు చేసింది. ఇది రాబోయే ఏజీఎంలో వాటాదారుల ఆమోదానికి లోబడి ఉంటుంది.ఎఫ్.వై 2025లో మేము బలమైన ఆదాయ వృద్ధిని సాధించి దాదాపు రూ. 480 కోట్లకు చేరుకున్నప్పటికీ, ఎఫ్ వై 25 మొదటి 9 నెలల్లో కొన్ని ఉత్పత్తి ఆర్డర్ నిర్వహణలో ఆలస్యం కారణంగా మేము మా అంతర్గత మైలురాయి రూ. 500 కోట్లను చేరుకోలేకపోయాము.ఇప్పటికే లెక్కించబడిన ఇన్‌పుట్ ఖర్చులు వంటివి లాభదాయకతను ప్రభావితం చేశాయి. ఈ ఎదురుదెబ్బలు ఉన్నప్పటికీ, మా కార్యకలాపాలు స్థిరంగా ఉన్నాయి. తుది డివిడెండ్ , దీర్ఘకాలిక వాటాదారుల విలువ మరియు స్థిరమైన వృద్ధికి మా అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. అని చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ చంద్రకాంత్ పటేల్ అన్నారు.

# కె.లావణ్యకు కెమిస్ట్రీలో పీ.హెచ్.డి



హైదరాబాద్ వార్త మిర్రర్ : హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని లావణ్య కె. డాక్టరేట్ కు అర్హత సాధించారు. బయోమాక్రోమోలిక్యూల్స్ తో కూమరిన్ అనలాగ్ లను బంధించడం, వాటి యాంటీ ఆక్సిడెంట్ అధ్యయనాలపై, బయోఫిజికల్ అంతర్దృష్టులపై ఆమె సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ బిజయ కేతన్ సాహూ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ లావణ్య పరిశోధనకు మాలిక్యులర్ డాకింగ్ అధ్యయనాలు మరింత మద్దతు ఇచ్చాయని, ఆయా విధానాలపై లోతైన అంతర్దృష్టులను అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ అధ్యయనం నూతన కూమరిన్ ఆధారిత ఔషధ రూపకల్పనకు, లక్ష్య ఔషధ పంపిణీ వ్యవస్థలు, జీవశాస్త్రపరంగా చురుకైన హైబ్రిడ్ సమ్మేళనాలలో సంభావ్య అనువర్తనాలతో ఒక ఆశాజనకమైన పునాదిని వేస్తుందన్నారు.డాక్టర్ లావణ్య సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.పరిశోధన, ఆవిష్కరణలలో శ్రేష్ఠతను పెంపొందించడంలో గీతం యొక్క అచంచలమైన నిబద్ధతను ఈ పరిశోధన వెల్లడిస్తోందన్నారు.



## ఆర్ బి రాములును ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ భాయ్

సంస్థాన్ నారాయణపూర్ మే 19:( వార్త మిర్రర్) నారాయణపురం మండల కేంద్రంలోని షాదిఖాన ప్రాంగణంలో ఆర్ బి రాము ఘనంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్బర్ బాయి నాయకత్వంలో సన్మానించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ కష్టపడి చదువుకుంటేనే చదువుతోపాటు సంస్కారం విలువలు అభివృద్ధి చెందుతారని అన్నారు చదువుకు కులాలు మతాలు అడ్డుకావు ప్రతి ఒక్కరు చదువుకొని ఉన్నత స్థాయి శిఖరాలకు ఎదగాలని కోరారు మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు ప్రభుత్వాలు అనేక రంగాలలో కృషి చేస్తుంది ప్రభుత్వం గుర్తించి వారికి ప్రోత్సాహంతో ముందుకు తీసుకెళ్లి వారి జీవితాలలో వెలుగు నివ్వాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది అనంతరం నూతనంగా సేద తీర్చుకోవడం కోసం ఏర్పాటుచేసిన బెంచీల దాతగా నిలిచారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నోముల మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఏపూరి సతీష్ రాస మల్ల యాదయ్య అంతటి స్వామి పెద్దగోని విష్ణు వలిగొండ మాధవులు సీనియర్ జర్నలిస్టు సింగం కృష్ణ పెద్దగోని బిక్షం తదితరులు పాల్గొన్నారు



## బాక్స్ డ్రైన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన - పన్నాల దేవేందర్ రెడ్డి

నాచారం, మే 19 ( వార్త మిర్రర్ ):

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ అన్నపూర్ణ కాలనీలో సుమారు 68 లక్షల రూపాయలతో బాక్స్ డ్రైన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ భిక్షపతి, నాయకులు తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, తండా వాసుగౌడ్, దుబ్మిట్టా దయాకర్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు భానుచందర్ రెడ్డి, కటర్ల శేఖర్, శ్రీనివాస్ రావు, ప్రదీప్, ముబీన్, భిక్షపతి, లక్ష్మణ్, కర్ణ మల్లేష్, శ్రీశైలం, రఘు, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.



## కుమార్తె సునయన వివాహానికి హాజరుకావాలని డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కు ఆహ్వానం

### వివాహ ఆహ్వాన పత్రిక అందించిన స్వర్ణ గిరి ఆలయ నిర్మాణ దాత మానేపల్లి మురళీకృష్ణ

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలోనీ సామాజికవేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తన కుమార్తె సునయన వివాహానికి హాజరుకావాలని వివాహ ఆహ్వాన పత్రికను అందించిన, స్వర్ణ గిరి దేవాలయం నిర్మాణ దాత మైనంపల్లి మురళీకృష్ణ ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో స్వర్ణ గిరి దేవాలయం నిర్మాణం చేసి యాదాద్రి భువనగిరి జిల్లాని ప్రపంచ స్థాయిలో గుర్తించే విధంగా చేపట్టిన స్వర్ణ గిరి ఆలయ నిర్మాణం మిమ్మల్ని కూడా ప్రపంచం గుర్తిస్తుందని అన్నారు మీ ఇంటి వివాహ శుభ కార్యక్రమానికి తప్పకుండా వస్తాను అని తెలిపారు

## బిజెపి చౌటుప్పల్ మండలం ఉపాధ్యక్షులుగా-డాక్టర్ నాటి మల్లేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి



చౌటుప్పల్ మండలం భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడిగా డాక్టర్ నాటి మల్లేష్ గౌడ్ ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా డాక్టర్ నాటి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలోని గ్రామాల్లో బిజెపిని బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి తెలవాల్సిన అవసరం ఉందని అన్నారు, రాబోయే స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు, నాపై నమ్మకంతో చౌటుప్పల్ మండలం ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకులు మనోహర్ రెడ్డి, బిజెపి చౌటుప్పల్ సీనియర్ నాయకులకు చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షులు కరిమికొండ అశోక్ జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్, మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి దూడల బిక్షం గౌడ్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు, భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు



## మూసిన రోడ్డు ను తెరిచి ప్రజల ఇబ్బందులను తొలగిస్తాం - కార్పొరేటర్

నాచారం, మే 19 ( వార్త మిర్రర్ ):రాఘవేంద్ర నగర్, ఇందిరానగర్ వెళ్లే వారికి తొందరలోనే సిగ్నల్ ఏర్పాటు చేసి మూసివేసిన రోడ్డు తొందర్లో ప్రారంభం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్. ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగరాజు కాప్రా సర్కిల్ ఈఈ నాగేందర్ లతో కలిసి సమస్యపై చర్చించి స్వయంగా పరిశీలించడం జరిగింది. రాఘవేంద్ర నగర్ ఇందిరానగర్ శాంతి గార్డెన్స్ రవీంద్ర నగర్ అన్నపూర్ణ కాలనీ సాయి నగర్ శ్రీ రాఘవేంద్ర నగర్ న్యూ రాఘవేంద్ర నగర్ లోకి వెళ్లే వారు వ్యాల్యూ జోన్ వద్ద నుండి రాంగ్ రూట్ లో తమ తమ ఇళ్లకు చేరుకుంటున్నారు. దీనివల్ల అనేక ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ సమస్య పరిష్కరించడానికి తొందరలోనే రాఘవేంద్ర నగర్కు వెళ్ళే ఇది వరకు తెరిసి ఉన్న యూటర్న్ వద్ద కొత్త సిగ్నల్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్యకు అలాగే ఆక్సిడెంట్లకు చెక్కు వేయనున్నట్లు కార్పొరేటర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి ఈ బాలకృష్ణ, ట్రాఫిక్ ఎస్ఐ జగన్, ఏఈలు కీర్తి, వినీత్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ నాయకులు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, రాంబాబు, భూపాల్ రెడ్డి, దాసరి కర్ణ, టేకి రాజశేఖర్, దేవులపల్లి యాదగిరి, నర్సింగ్ రావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాలనీ అసోసియేషన్ లు జిమ్ము నడపడానికి ముందుకు రాకపోతే వేరే ప్రాంతానికి తరలిస్తాం

నాచారం, మే 19 ( వార్త మిర్రర్ ):

నాచారం సిడిఎస్ భవనంలో ఏర్పాటు చేసిన జిమ్ము వివిధ కారణాల వల్ల ఎవరు కూడా నడపడానికి ముందుకు రాకపోవడంతో చాలా రోజులుగా నిరుపయోగంగా ఉన్నది. ఇదే విషయమై స్థానికంగా ఉన్నటువంటి యూత్ అసోసియేషన్ వారితో కాలనీ అసోసియేషన్ వారితో జిమ్ముని నడుపే విధంగా బాధ్యత తీసుకోమని చెప్పగా ఎవరు కూడా ముందుకు రాలేదు. జిమ్ము కిటికీలు విరగ్గొట్టి అందులో నుంచి కొన్ని డంబుల్స్ రాడ్స్ చిన్న చిన్న వస్తువులు తెలియని వ్యక్తులు దొంగిలించడం జరిగింది. ఇదే విషయమై కొంతమంది ప్రశ్నించడంతో కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ అధికారులతో కలిసి జిమ్మును తెరిపించి చూడడం జరిగింది. జిమ్ములో విలువైన వస్తువులు ఉండటం 1,50,000 వరకు ఉండే ఒక ట్రెడ్మిల్ అలాగే 50 వేల వరకు విలువగల ఎలప్టికల్ మరియు ఇతర స్ట్రెంత్ ఎక్విప్మెంట్లు ఎలా వచ్చాయో అలాగే ఉన్నాయి. ఇప్పటికైనా నాచారంలోని ఏ యువజన సంఘం అయినా, కాలనీ సంఘాల వారైనా బాధ్యత తీసుకొని జిమ్ము నడిపిస్తే లక్ష రూపాయల విలువ చేసే కొత్త పరికరాలను అలాగే దొంగిలించబడిన సామాన్లు కూడా కార్పొరేటర్ తమ సొంత ఖర్చులతో ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఎవరు ముందుకు రాకపోతే మాత్రం తప్పకుండా జిమ్మును వేరే ప్రాంతానికి తరలిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా ఈఈ



నాగేందర్, డిఈ బాలకృష్ణ, ఏఈ లు కీర్తి , వినీత్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేకర్ కట్ట బుచ్చన్న గౌడ్, దాసరి కర్ణ, టేకి రాజశేఖర్, భూపాల్ రెడ్డి, దేవులపల్లి యాదగిరి, కార్డు సీను, నర్సింగ్ రావు, హరిప్రసాద్, ఈశ్వర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనీయుడు సుందరయ్య వర్ధంతి సందర్భంగా భారీ బైక్ ర్యాలీ, రక్తదానం

### సుందరయ్య ఆశయ సాధనకు కృషి

### మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ , మే 19:- (వార్త మిర్రర్)ఆదర్శనీయుడు సుందరయ్య అని ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఈదులగూడెం వద్ద ఉన్న సుందరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. విగ్రహం వద్ద పార్టీ జెండాను సీనియర్ నాయకులు పారేపల్లి సత్యనారాయణరావు ఆవిష్కరించారు. అనంతరం ఈదులగూడెం నుండి రాజీవ్ చౌక్ మీదుగా సిపిఎం కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఎం కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా 35 మంది యువకులు రక్తదానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనిక కుటుంబంలో పుట్టినప్పటికీ చిన్నప్పుడు నుంచి పేద ప్రజల కోసం ఉద్యమాలు పోరాటాలు సాగించారని చెప్పారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించారని చెప్పారు. దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాతగా నిలిచారని కొనియాడారు. ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యుడిగా ఉండి సైకిల్ పై పార్లమెంట్ కి వెళ్లి ప్రజా సమస్యలను పార్లమెంట్లో ప్రస్తావించి అనేక సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. ఆయన భారతదేశానికి ఆదర్శనీయుడుగా నిలిచారని ఆయన ఆశయాలను సిద్ధాంతాలను ప్రజలకు తీసుకెళ్లి చైతన్య పరచాలని కోరారు. జ్యోతి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ముప్వ రామారావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి సుందరయ్య ప్రాణం పోశారన్నారు. కమ్యూనిస్టులకు ఓట్లు సీట్లు ముఖ్యం కాదని ప్రజలకు మాత్రం కమ్యూనిస్టులు అవసరం చెప్పారు. పేదలున్నంతవరకు కమ్యూనిస్టులు



ఉంటారని తెలిపారు. వారి ఆశయాలు సిద్ధాంతాలను కార్యకర్తలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర,, సిపిఎం పట్టణం ఒన్, టూ టౌన్ కార్యదర్శిలు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బావాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రవినాయక్, రేమిడాల పరశురాములు, వరలక్ష్మి చౌగాని సీతారాములు, వినోద్ నాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, అయూబ్, కోడిరెక్క మల్లయ్య, నాయకులు ఎండీ అంజద్, దేశిరంనాయక్, అరుణ, గోవర్ధన, ఊర్మిళ, సైదమ్మ, పాపిరెడ్డి, గుణగంటి రామచంద్ర, పిల్లుట్ల సైదులు, శ్రీనివాస్, కందుకూరి రమేష్, ఉన్న%శీ% వెంకటేశ్వరు, కొంరెడ్డి వెంకట్ రెడ్డి, బాబునాయక్, పాతని శ్రీనివాస్, జగన్ నాయక్, సైదానాయక్, వదూద్, చారి, కృష్ణయ్య, దేవయ్య పాల్గొన్నారు.



## పులిమామిడిలో ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. మే 20 :మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలానికి చెందిన పులిమామిడి గ్రామంలో నూతనంగా నిర్మితమైన శ్రీ శ్రీ బొడ్రాయి రేణుక ఎల్లమ్మ దేవి, శివ పరివారం, రామ పరివారం, ఆంజనేయస్వామి, నవగ్రహాలు, జీవ, ధ్వజస్తంభం, దీప స్తంభాల పునఃప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, దేవతల ఆశీస్సులు పొందారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాలలో దేవాలయలు నిర్మిచడం వల్లా ప్రజల్లో భక్తి బావం పెరుగుతుంది అని అన్నారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు వేడుకను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పలువురు నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు



## పెద్ద మురుగు కాలువ లో పేరుకుపోయిన చెత్తను తొలగించే కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, మే 19:-( వార్త మిర్రర్)మిర్యాలగూడ పట్టణం నడిబొడ్డున ఉన్న హనుమాన్ పేట నుండి చిన్న చెరువు వరకు ఉన్న పెద్ద మురుగు కాలువలో జెసిబితో పేరుకుపోయిన మురుగు తొలగించే కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు సోమవారం చేపట్టారు. చిన్న చెరువు వరకు ఉన్న పెద్ద మురుగు కాల్వను గత బి ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మసిపూసి మారేడు కాయ చేశారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. అవినీతి వృక్షాలు పెద్ద మురుగు కాలువలో పెరిగాయని, బాదం చెట్టు లాంటి వృక్షాలు కాయలు కాసేస్థితికి చేరుకున్నాయని అంటే ఏ విధంగా అవినీతి జరిగిందో పచ్చని వృక్షాలే సాక్ష్యమంటున్నారు కాంగ్రెస్ నేతలు. మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సూచనలతో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పది సంవత్సరాలుగా పేరుకుపోయిన భారీ వృక్షాలను, సిల్టును రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా అవినీతి సిల్ట్ ని శరవేగంతో తొలగించడం జరుగుతుందనీవారన్నారు. మురుగు తొలగించే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బిఎల్ఆర్, మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరు శరత్, 17వ వార్డు కాంగ్రెస్ నాయకుడు గుడిపాటి కృష్ణ పాల్గొన్నారు.



## బిజెపి నారాయణపూర్ మండలం ఉపాధ్యక్షులుగా- సుర్వి వెంకటేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ మండలం భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడిగా సుర్వి వెంకటేష్ గౌడ్ ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ నారాయణపూర్ మండలంలోని గ్రామాల్లో బిజెపిని బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి తెలవాల్సిన అవసరం ఉందని అన్నారు, రాబోయే స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపుకు కార్యకర్తలతో కలిసి కృషి చేస్తా అన్నారు, నాపై నమ్మకంతో నారాయణపూర్ మండలం ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకులు మనోహర్ రెడ్డి, దోనూరి వీరారెడ్డి, నారాయణపూర్ మండల పార్టీ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్, మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి దూడల బిక్షం గౌడ్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు, భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు



## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 19

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సోమవారం రోజున ఆలయ చైర్మన్ బాలే అరుణ, బాలే రాజేష్ బాబు మనీషా, ఆధ్వర్యంలో పురోహితులు కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరపారు. ఈ ఉత్సవానికి అల్లీపూర్, సింగారావుపేట, కిష్టంపేట, శ్రీరామ్ నగర్, కురుమపల్లి గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించి స్వామివారిని దర్శించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహా అన్న ప్రసాదాలు స్వీకరించారు. గ్రామానికి చెందిన ఎంబారి వెంకట్ రెడ్డి ఆలయానికి వచ్చే భక్తులకు ఆటో సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ రాజలింగం, జగిత్యాల రూరల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ చిట్యాల భూమయ్య, అల్లీపూర్ మాజీ సర్పంచ్ లు బాలె శోభారాణి, అత్తినేని గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీలు బాలే చంద్రశేఖర్, మోర విజయలక్ష్మి వెంకటేష్ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోడు భూముల సమస్య పరిష్కరించి రైతులకు పట్టాలివ్వాలి

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి




నేరేడు గొమ్ము మే 19 వార్త మిర్రర్ :ప్రజా పాలనలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి అన్నారు.సోమవారం సిపిఐ నేరేడుగోమ్ము మండల 4వ, మహాసభ జిల్లా సమితి సభ్యులు యసాని పాండురంగా రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ మహాసభకు ముఖ్య అతిదిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై మహాసభ ప్రారంబానికి ముందు ఏర్పాటు చేసిన సిపిఐ జండాను ఆయన ఆవిష్కరించారు.అనంతరంజరిగిన సభలో నర్సింహా రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఎర్రజండా పోరాడుతుందని అధికారం లేకున్నా ప్రజల పక్షాన నిలబడిన ఎర్రజండా 100 ఏళ్ల ప్రస్థానంలో ప్రజల గుండెల్లో నిలిచిపోయిందని అన్నారు.ప్రజలు బుర్జువా రాజకీయ పార్టీల వలలో పడి మోసపోకుండా కష్టాల్లో బాగమయ్యే కమ్యూనిస్ట్ పార్టీని అందరించాలని అన్నారు.పార్టీని నేరేడుగోమ్ము మండలంలో విస్తరించాలని నాయకత్వం అదిశగా పనిచేయాలన్నారు.పార్టీలో రైతులు, మహిళలు,యువత, విద్యార్థులు,కార్మికులను చేపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.నేరేడు గోమ్ము మండలానికి సంభందించిన లిఫ్ట్ లను ప్రభుత్వం త్వరతగతిన పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగానికి సాగు నీరందించాలని అన్నారు.నేరేడుగొమ్ము మండలంలో గిరిజనులు,ఇతర రైతులు ఎన్నో ఏళ్లుగా పోడు భూములు సాగు చేసుకొని జీవనం సాగిస్తున్నారని ప్రభుత్వం పోడు భూముల సమస్యను పరిష్కరించి రైతులకు పట్టాలివ్వాలని కోరారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా తడిసిన దాన్యాన్ని సైతం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం,అధికారులను ఆయన కోరారు.ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు,గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్,ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా,జిల్లా సమితి సభ్యులు దేపా సుదర్శన్ రెడ్డి, యాసాని పాండు రంగా రెడ్డి,సిపిఐ మండలకార్యదర్శి బొమ్ము అచ్చయ్య,సహాయ కూరాకుల రమేష్,శాఖ కార్యదర్శులు బొమ్ము రామాంజనేయులు, మాసమోని బిక్షం,బెజవాడ లక్ష్మయ్య, వెంకటాచారి,తదితరులు పాల్గొన్నారు.

# నూతన బదిలీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి



మందమర్రి, మే 19: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణి కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా, కార్మికులను మానసిక వేదనకు గురి చేస్తున్న నూతన బదిలీ విధానాన్ని యాజమాన్యం వెంటనే రద్దు చేయాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టీయూసీ) కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య లు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం ఇటీవల విడుదల చేసిన బదిలీ ఉత్తర్వుల్లో ఉన్న విధంగా బదిలీలు చేస్తే కార్మికులు మానసిక ఆందోళనకు గురై, విధులు సరిగా నిర్వహించలేక, బొగ్గు ఉత్పత్తి పడిపోయే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. బదిలీపై విడుదల చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని గత శనివారం యూనియన్ సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి బోర్డ్ చైర్మన్ బి జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో సింగరేణి సిఎండి కి వినతిపత్రం అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. కార్మికుల బదిలీలపై అనేక నిబంధనలు చేరుస్తూ, మోసపూరితంగా ఉత్తర్వులు విడుదల చేయడం జరిగిందని, అవన్నీ సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా, కఠినంగా ఉన్నాయన్నారు. ఈ విధానాలు ఉద్యోగుల్లో తీవ్రమైన మానసిక ఒత్తిడిని కలిగిస్తున్నాయని, కుటుంబ జీవితం, ఉద్యోగ భద్రతపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా ఈ విధానాలు సింగరేణి ఉత్పత్తి సామర్థ్యాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు. కార్మికుల మనోభావాలను గౌరవించకుండా, గుర్తింపు సంఘాలతో సంప్రదించకుండా, తీసుకువచ్చిన ఈ ఉత్తర్వులను ఐఎన్టియుసి పూర్తిగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. వెంటనే ఈ బదిలీల నిబంధనల ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బదిలీలపై విడుదల చేసిన ఉత్తర్వులను రద్దు చేయని పక్షంలో ఐఎన్టియుసి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ జాయింట్ ప్రధాన కార్యదర్శి మిట్ట సూర్యనారాయణ, కేంద్ర కార్యదర్శి పి వెంకటస్వామి, ఏరియా కార్యదర్శులు కే ఓదెలు, బత్తుల వేణు, నాయకులు సదయ్య, కట్కూరి తిరుపతి, సుధాకర్ రెడ్డి, కే స్వామి, సిహెచ్ రమేష్, ఈ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతి లేని శ్రీ చైతన్య పాఠశాల సీజ్

**అడ్మిషన్ రూమ్ ను విద్యాశాఖ అధికారులతో సీజ్ చేపించిన ఎస్ఎఫ్ఐ నాయకత్వం**

దేవరకొండ మే 19 వార్త మిర్రర్ :

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం శ్రీ చైతన్య పాఠశాల అడ్మిషన్స్ సెంటర్ కు తాళం విద్యాశాఖ అధికారులతో వేపిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకత్వం అనంతరం ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ... జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు శ్రీ చైతన్య పాఠశాలకు ప్రభుత్వ అనుమతి లేదని ప్రకటించిన పాఠశాల యాజమాన్యం ముందస్తు ప్రచారం,అడ్మిషన్స్ కొనసాగించడం సరైనదికాదన్నారు.వాళ్లు చూపెట్టే పాఠశాల బిల్డింగ్ ఇప్పటివరకు పూర్తిస్థాయిలో కన్స్ట్రక్షన్ కాలేదు సెంటర్లో ఒక రూమ్ కిరాయికి తీసుకొని అడ్మినిస్ట్రేషన్ సెంటర్ గా ఏర్పరచుకొని తల్లిదండ్రులు మోసం చేస్తున్నారన్నారని, విద్యార్థులకు కావలసిన కనీస సౌకర్యాలు,మౌలిక వసతులు పూర్తిస్థాయిలో ఏర్పాటు కాకుండా ఇప్పటికే అడ్మిషన్లు చేస్తూ లక్షల రూపాయల ఫీజులు,ర్యాంకుల కోసమే ఆలోచిస్తూ ఈ ప్రాంత పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో కార్పొరేట్ ముసుగులో ఖమ్మం శ్రీ చైతన్య పాఠశాల యజమాన్యం చెలగాటమాడుతున్నారన్నారు. స్పెషల్ పర్మిషన్ కోసం ప్రయత్నం చేస్తున్నారన్నారు వీటన్నిటిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర విద్యాశాఖ గమనంలో ఉంచుకొని విద్యను వ్యాపారం కాకుండా విద్యార్థులను,తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకొని శ్రీ చైతన్య పాఠశాల స్పెషల్ పర్మిషన్ ఫైల్ ను రిజెక్ట్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ నాయకుల సపోర్టుతో ఈ పాఠశాల పర్మిషన్ ఫైల్ ముందుకు కొనసాగిస్తే ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనేక ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కొర్ర రాహుల్,ప్రభాస్, రాజేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు




# అత్యంత వైభవంగా పంచముఖ ఆంజనేయస్వామి రజతోత్సవ వేడుకలు

## అత్యంత భక్తిశ్రద్ధలతో సుదర్శన నరసింహ యాగం

## రెండో రోజు ఘనంగా శ్రీమద్ రామాయణ మహా యాగం



మందమర్రి, మే 19: వార్త మిర్రర్ ప్రతినిధి : పట్టణంలోని పాల చెట్టు పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట నిర్వహించి 25 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న రజతోత్సవ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం మిథులా ప్రాంగణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో సుదర్శన నరసింహ హెూమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి యాగశాలలో తీర్థ గోష్టి ప్రారంభించి, అనంతరం మిథులా ప్రాంగణంలో శ్రీ సుదర్శన నరసింహ యాగం ఆరంభానికి మంగళ శాసనం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అజ్ఞానమనే అంధకారం కోటి సూర్య ప్రభల భగవానుడి ప్రకాశం వల్లే తొలగిపోతాయని తెలిపారు. ప్రహ్లాదుడు అపారమైన భక్తి ప్రవర్తలు కలవాడని, ఆ అపార భక్తుడి కోసమే శ్రీమహావిష్ణువు నారసింహ రూపంలో వచ్చి, హిరణ్యకశిపుడిని అంతం చేశారని వివరించారు. ఈ సందర్భంగా భక్తులకు విష్ణు తత్వాన్ని ప్రబోధించారు. సన్మార్గంలో నడిపించే వాడే సుదర్శన భగవానుడని తెలిపారు. భగవంతుని ఆరాధిస్తే ప్రతి వస్తువులో, ప్రతి చోట భగవంతుడే ఉంటాడని ప్రవచించారు. పూజా కృతులు పూర్తయిన అనంతరం పూర్ణాహుతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో యజ్ఞికులు సముద్రాల శ్రీనివాసచార్యులు, గోవర్ధనగిరి అనంతచార్యులు, కుమారాచార్యులు, నవీన్ చార్యులు, పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ స్థానాచార్యులు డింగరి కృష్ణ చైతన్య చార్యులు, శ్రీకాంతాచార్యులు, నరసింహ చార్యులు, ఆలయ ధర్మకర్త దివంగత సురేందర్ రావు కుటుంబ సభ్యులు, వేదపండితులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# భక్తులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించిన ఎంబారి వెంకటేష్ (జేసిబి)

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 19 : రాయికల్ మండలం అల్లిపూర్ లో సోమవారం రోజున నిర్వహించిన శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా అల్లీపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెసు నాయకులు ఎంబారి వెంకటేష్ భక్తుల సౌకర్యార్థం దేవాలయానికి వెళ్లి దర్శనం చేసుకొని తిరిగి వచ్చేందుకు రాను పోను ఉచిత రవాణా సదుపాయాన్ని కల్పించించి తన భక్తిని, మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ ని గ్రామ ప్రజలు, నాయకులు, భక్తులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంబారి రమేష్, కొండపల్కుల రత్నకర్ రావు, ఎండీ ముజాజ్, ఎంబారీ సురేష్, కొల్లూరు నరేష్, కొండపల్కుల జీవన్ రావు, అందుర్తి శ్రీనివాస్, మిట్టపల్లి జగన్ తదితరులు పాల్గొన్నారు





## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో చేసిన సేవలు అభినందనీయం

### - ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ

దేవరకొండ మే 19 వార్త మిర్రర్ :

నల్గొండ జిల్లా దేవరకొండలో వాసవి క్లబ్ స్థాపించి 25 వసంతాల పూర్తి చేసుకున్న సందర్భంగా ఆనాటి నుండి నేటి వరకు వివిధ సేవా కార్యక్రమాలలో నిమగ్నులై 2020 సంవత్సరము నుండి 2025 సంవత్సరం వరకు ప్రతి సంవత్సరం ఒకరికి మించి ఒకరు కార్యక్రమాలు చేస్తూ దేవరకొండ వాసవి క్లబ్ సేవలను గుర్తించి నేడు వాసవి క్లబ్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా యాదగిరిగుట్టలోని ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రంలో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ చేతుల మీదుగా పూర్వ వాసవి క్లబ్ దేవరకొండ ప్రెసిడెంట్ నేటిరీజన్ చైర్మన్ నీలా సంజీవ్ కుమార్ ను ఘనంగా శాలువా మెమంటోతో సన్మానించటం జరిగింది.ఈ కార్య డిస్టిక్ 104ఏ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, ఐఇసి ఆఫీసర్లు వంగవీటి గురుమూర్తి, సింగిరికొండ రవీందర్, కేబినెట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, కోశాధికారి వెంపటి శబరీనాథ్, దామెర మురళి తదితరులు పాల్గొన్నారు.



## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్, ఎం.ఎస్ గార్డెన్స్ లో సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన చిలువేరు నరసింహ- జంగమ్మ గార్ల కుమారుడు సాయికుమార్ నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కాబోయే నూతన వధూవరులనిద్దరినీ ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాచకొండ రవీంద్ర చారి, కొండ గిరి గౌడ్, తెలంగాణ ఉద్యమ నాయకులు ఉప్పు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## తార్నాక కిమ్తి కాలనీలో నూతనంగా మీట్ యూ చికెన్ షాప్ ప్రారంభం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 19.... తార్నాక డివిజన్ పరిధిలోని కిమ్తీ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన మీట్ యూ షాప్ లో సోమవారం మాజీ కార్పొరేటర్, సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై లాంచనంగా ప్రారంభించారు. ఈ మీట్ యు షాప్ లో చికెన్,మటన్, ఎగ్స్, కంట్రీ చికెన్ అందజేస్తారు. సందర్భంగా ఆదం విజయకుమార్ మాట్లాడుతూ యువకులు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం అందజేసే అవకాశాలను సద్వినియోగం చేసుకొని మరికొందరికి ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజలకు తాజా చికెన్ ఇతర ఆహార పదార్థాలను అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మీట్ యు షాప్ నిర్వాహకుల జి.రఘు, జి. సాయినాథ్, నాయకులు సతీష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



# రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలిని కలెక్టర్ కి వినతి

( వార్త మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి మే 19:)

రాష్ట్రంలో రేషన్ డీలర్లుకి పలు సమస్యలను పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు జాయింట్ కలెక్టర్ వీరారెడ్డికి యాదాద్రి భువనగిరి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎలగల రాజయ్య ఆధ్వర్యంలో సోమవారం రోజు కలిసి వినతిపత్రం సమర్పించారు జిల్లాలో 314 రేషన్ షాపుల్లో ఫిబ్రవరి మాసం సంబంధించిన దొడ్డు బియ్యం నిలువలను రేషన్ షాప్ లో నుంచి తరలించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతున్న తరుణంలో గత నాలుగు నెలలుగా నిలువ ఉన్న దొడ్డు బియ్యం కు పురుగు పట్టి సన్న బియ్యం కు పురుగు ఏర్పడే ప్రమాదం ఉందని. దాంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది అలాగే దాంతోపాటు పాకిస్తాన్ యుద్ధ సమయంలో అత్యవసర పరిస్థితి ఏర్పడితే ప్రజలు ఇబ్బంది పడద్దని కేంద్ర ప్రభుత్వం జూన్ జూలై ఆగస్టు మాసాలలో మూడు నెలల రేషన్ పంపిణీ చేయాలని నిర్ణయించడం మూడు నెలలకు సరిపడా స్టాకు రేషన్ దుకాణంలో పట్టకపోవడం వంటి సమస్యలతో ఇబ్బంది పడాల్సి వస్తుందని వారు విన్నవించారు అలాగే జిల్లాలో ప్రతి ఐ ఎం జి పాయింట్లు రేషన్ డీలర్లకు తూకం కంట వేసి బియ్యం ఏర్పాటు చేయాలని విన్నవించారు ఈ కార్యక్రమంలో జిల్లా రేషన్ డీలార్ల సంఘ కోశాధికారి ఉమా దర్శన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గీసుకొండ సంజీవరావు భువనగిరి వలిగొండ పోచంపల్లి బీబీనగర్ తుర్కపల్లి రాజపేట ఆలేరు మోటకొండూర్ గుండాల ఆత్మకూర్ మండల అధ్యక్ష కార్యదర్శులు జిల్లా డీలర్లు పాల్గొన్నారు.